మాదిరెడ్డి సులోచన

# ఉచ్చు! ఉచ్చు! ఉచ్చు!



"ఈ లోకంలో డబ్బుకే ఓ విలువా ప్రాధాన్యం ఉంటాయి రాజీ! నేనీ పర్మనెంటుగా ఉద్యోగం లేదా రెండు సంవత్సరాలు ట్రైనింగ్ కోసం వెడతాన్నా" అని భర్త అన్న మాటలు గుర్తుకు వచ్చాయి రాజేశ్వరికి. చిన్నగా నవ్వుకుంది. చిన్న వయసులోనే భర్తకు డబ్బుపై ఎంత మోజో అనుకుంది.

రెండు సంవత్సరాల క్రితం రాజేశ్వరికి, బల రావ్ మెకానికల్ కోర్స్ పూర్తి చేసి, హిందుస్థాన్ మెషిన్ టూల్స్‌లో ఉద్యోగం చేశాడు. అతను ఇంటలెజెంట్, అందుకే స్టైపెండ్ కూడా.

అందుకే వాళ్ళ కంపెనీ వాళ్ళు అతన్ని ట్రెయినింగ్‌కు జర్మనీ పంపుతుంటే రాజేశ్వరికి దుఃఖం ఆగలేదు. మారిన పరిస్థితులు! వెల రోజులకే ఎడబాటా!

బలరావ్ ఆమెను దగ్గరకు తీసుకుని అనునయంగా తన మాటలతో బంగారు భవిష్యత్తు చూపెడు.

"రాజీ! ఈ రెండేళ్ళ జీతం పస్తుంది నీకు. అక్కడ కూడా నెలకు రెండు వేల రూపాయలు సంపాదించగలుగుతాను. అందరిలా మనం ఫ్లాటు లేకుండా ఇరుకు గదులలో కొంపగా బతికాల్సిన పని ఉండదు. ఈ డబ్బు విగిలితే ఫ్లాటు కొంటే, మిగతా ఎల్. ఐ. సి. లోన్ తీసుకుంటాను. చిన్న ఇల్లు కట్టుకుందాం" అన్నాడు. అవి వూహాలోకంలో విహరించే ఉత్తుత్తి మాటలు కావు. అతను పట్టుదల మనిషి.

"వూ వేగా వస్తావు" అన్నది అతని భుజంపై తలవాల్చి.

"ఏమాత్రం అవకాశం ఉన్నా తీసుకు వెళ్ళేవాడిని రాజీ! వారానికి రెండు ఉత్తరాలు రాస్తాను. మా నాన్నగారు ఒచ్చి మంచి ఫ్లాటు చూస్తారు. నువ్విక్కడ ఉండి చెయ్యవలసిన పనులు ఏమిటో తెలుసా?"

"ఊహూ!" తెలియదన్నట్టు తల అడ్డంగా వూపింది.

"వారానికి రెండు ఉత్తరాలు నాకు రాయాలి. నెలకొక్కసారి మా అమ్మ నాన్నలను చూసి, వాళ్ళకు వంద రూపాయలు ఇవ్వాలి. ఎదిహేను నెలలు కాగానే మన్నెల ఫ్లాటు కనిపించాలి" అన్నాడు.

"వూ!" అంది. మనసులోంచి అయిష్టంగా.

"నేనేం చెయ్యాలో చెప్పవేం?" అన్నాడు నవ్వుతూ.

"నేను చెప్పింది చేసేటట్టు" అంది అలకపోగానే.

"చెప్పినాడు" అన్నాడు ఆమె ముఖం రెండు చేతులలోకి తీసుకుని.

"వంబర్ వన్ అందమైన అమ్మాయిల వంక చూడ ..."

"చూడను, అవునా. రాజీ డియర్. ఒకరిపట్ల ఒకరికి నమ్మకం, అభిమానం ఉండాలి. ఆంక్షలు అనాగరికం" అన్నాడు నవ్వుతూ ఆమె కళ్ళల్లోకి చూసి.

"నేనేం చెప్పను పొండి ..." లేచి పోబోయింది.

"ఓ ..." అతను చెయ్యి పట్టి ఆపబోయాడు. జారి అతని ఒడిలో పడింది రాజేశ్వరి.

"రాజీ! నువ్వు నాకు దూరమైతే ఎన్ని రోజులు ఉండగలవు? వెల రోజులు, అవునా? మరి అన్నాళ్ళకు అప్పగించవలసిన బాధ్యత నీకు అప్పగించాను" అన్నాడు నవ్వుతూ ఆమె బుగ్గలు నొక్కుతూ.

"మీరు వెంటనే జాబు రాయాలి."

"అది నువ్వు చెప్పనక్కర లేదు."

"మరి తాగడు ..." అతను ఏమనుకుంటాడో అని మధ్యలోనే ఆపింది. అతను పకపకా నవ్వేశాడు.

"కొద్దిగా తాగే పర్మిషన్ ఇవ్వు డియర్."

"ఓ ...కే" అన్నది ఎంతో ఉదారంగా. ఆ రాత్రి ఇలాంటి కబుర్లతో నిద్ర పోలేదు. తెల్లవారి వెళ్ళిపోయాడు. ఆ తరవాత వచ్చిన ఒక్కొక్క ఉత్తరం ఎన్ని సార్లు చదువుకొనేది. అందమైన వేషం సందేశం అని ఏర్పించి, ఆటలు పట్టించే వాడు.

ఇంకొక్క నెలలో వస్తున్నాడు తన భర్త. తను అతని రాకను వూహించి, వూహించి ఆలపిస్తోంది.

తన ఆలోచనలు ఆపి ఆఖరి వాక్యాలు చదివింది "రాజీ డియర్! నువ్వు సర్‌ప్రైజ్ చెయ్యదలచినా ఫ్లాటు విషయం రాయలేదు. నాన్నకు రాద్దాం అనుకున్నాను గానీ ఆయన ఫ్లాటు కొంటం నీ ఆలోచన అని అభినందించాలి, ఏమంటావ్. జూలై ఇరవై యొక్క తారీఖున నీ పక్కనే ఉంటాను..." ఆ తరవాత చదివి మొదటిలా పరవశించిపోయింది.



పూజకు

చిత్రం—వూరెపుండ్ల శ్రీనివాసరావు

"జూలై ఇరవై ... జూలై ఇరవై ..." అను కుంది మనసులో వెంటనే. ఆటో రిక్షా చేసుకుని అప్పగారింటికి వెళ్ళింది.

"ఈ వేళప్పుడు వచ్చావేమిటమ్మా?" శివ శంకరం అడిగాడు.

"అన్నయ్యా. ఆయన ... ఆయనీ రోజు ఇదిగో వచ్చే తారీఖు రాశారు"

"ఓహో, అలాగా" అన్నాడు ఆయన.

"అప్పన్నయ్యా! ఇదిగో ఫ్లాటు విషయం రివైండ్ చేశారు" అన్నది ఉత్తరం చదివిపెట్టుకుని.

"ఏమిటమ్మా నీ గోల! మా పెళ్ళి అయి ఏది సంవత్సరాలయింది. నాకే లేదు, నీకెందుకు? బలరావ్ రానీ నేను మాట్లాడతాను" అన్నాడు శివశంకరం.

రాజేశ్వరి తెల్లమొహం వేసింది. భర్త వెళ్ళగానే పుట్టింటికి వచ్చింది. అన్నగారు తియ్యటి మాటలతో అత్తగారింట్లోనే ఉండేలా చేశారు.

"చూడు రాజీ! నువ్వు సానుభూతి ఎంతయినా కురిపించు. ఆ డబ్బు మాత్రం ఇవ్వకు" గీతోపదేశం చేశాడు.

"మరి ఆయనకు తెలిస్తే ..."

"అక్కడే తెలివిగా ఉండమంటున్నాను. అమ్మాయి! చూడు. భర్త లేక పోయినా అత్తమామల దగ్గరున్నది అన్న పేరు నీకు వస్తుంది. అలాగే ఫస్ట్ తారీఖున ఒక వంద రూపాయలిచ్చి 'మామయ్యా! నా ఖర్చు క్రింద ఉంచండి అను" అని సలహా ఇచ్చాడు.

ఈ రెండు సంవత్సరాలు అత్తమామల దగ్గరే ఉంది. అప్పడప్పుడు అన్నల దగ్గరకు వచ్చేది. ఒక నాడు వంద రూపాయలు మామగారికి ఇవ్వబోయింది.

"వద్దమ్మా! ఈ వయసులో వాడికి దూరంగా ఒంటరిగా ఎలా ఉండాలని బాధ పడ్డాం. బంగారు తల్లిలా మాతోపాటే ఉన్నావు. అది చాలమ్మా" అన్నారాయన. ఆనందం వెల్లి విరిసింది.

"నీ దగ్గర ఉంటే నీ పాస్‌బుక్ చూస్తే కన్ను కుట్టి కూతుళ్ళకు పెడతానంటాడేమో ఆ ముసలాడు. నేను దాచి పెడతాను" అన్నాడు శివశంకరం.

రాజేశ్వరిభర్త తనను నమ్మినంతగా, ఆయన వైపు వారిని నమ్మలేదు. అందుకే డబ్బు డ్రా చేసి అన్నకిచ్చింది.

"నువ్వు ఫ్లాటు కొనేటప్పుడు ఇంకేమయినా ఎక్కువ పట్టినా ఇస్తాను" అన్నాడు. అన్న ఉదారతకు మై మరచి పోయింది.

ఈ వార్త ఎలా తెలిసిందో రెండో అన్న రాజారావు వచ్చాడు.

"రాజీ! నేను వేరుపోయిన దగ్గరనుండి ఏదో పొలం కొన్నానే. పడ్డీలు కట్టలేక చస్తున్నాను. నువ్వు ఫ్లాటు కొనుకునే వరకు డబ్బిస్తావే. ఒక రెండు మూడు వేలు సర్దు" అన్నాడు.

"నా దగ్గర ఎక్కడున్నయన్నా! నెల, నెలా బావ పంపుతారు తప్ప."

"ఆ నెల నెలే ఇవ్వు" అన్నాడు.

ఇవ్వక తప్పలేదు, తల్లి అనుభవశాలి. మొత్తుకుంటూనే ఉంది. "డబ్బు ప్రాణం తీస్తుందే. బంధువుల్ని దూరం చేస్తుందీ డబ్బే ..." అని అయినా

అన్నలు అవసరాల నిమిత్తం ఒక నెల ఒకరు, మరొక నెల ఇంకొకరు తీసుకున్నారు.

ప్లాటు చూడమని చెబుతోంది. చేతిలో డబ్బు లేదు. అందుకే ఈ రోజు అన్నను నిలదీయాలనే వచ్చింది. బలరామ్ కోసం ఏమైనా చేస్తుంది. తను తన తండ్రుల దగ్గర ఉంటున్నందుకు 'దేవత' అన్నాడు. ఇంకా ఏవేవో రాశాడు.

"అన్నయ్యా! వారితో చెప్పే ప్రసక్తి దేనికి? ఏదో ఒక్కటి వారిది" అన్నది కాస్త కఠినంగా.

"నా ఒక్కడినే అడుగుతావేం? రాజారావిచ్చాడా?"

ఆయన దగ్గరకు వెళ్తాను" అన్నది అసహాయంగా.

"వెళ్ళు . . .వెళ్ళు నా తల తాకట్టు పెట్టయినా ఇస్తాను. పెంచామన్న అభిమానం, మమకారం ఉంచుకున్నాను" అన్నాడు నిష్ఠూరంగా.

"నువ్వేం పెంచావ్? నాన్నగారి డబ్బుమీద వడ్డీలు వచ్చాయి" అందామనుకుని కోరి గొడవ పడటం ఇష్టం లేక వూరుకుంది. చిన్నన్న దగ్గరకు వెళ్ళింది.

"అన్నయ్యా! ఆయ నొచ్చే తారీఖు నిర్ణయమయ్యింది" అన్నది దిగులుగా.

'రాజీ! నువ్వేమో ఫూల్‌వి. ఏం ఆయనొచ్చాక ప్లాటు కొనకూడదా?" అన్నాడు దర్పంగా.

"కొనకూడదని కాదన్నయ్యా, ఆయన చెప్పిన ఆ చిన్నపని చేయలేక పోయాననే దిగులు" అన్నది బలవంతంగా కన్నీరు అప్పుకుని.

"నా దగ్గర ఎక్కడిదే అంత డబ్బు? నెలకు ఐదో పదో ఇవ్వమంటే ఇస్తాను. మొండటి ఇన్‌స్టాల్‌మెంట్ పట్టుకెళ్ళు— ఆడబిడ్డ సొమ్ము నాకెందుకు?" ఒక యాభై రూపాయలు తెచ్చి ఆమె ఒడిలో వేశాడు. అప్రతిభురాలయినట్టు చూచింది రాజేశ్వరి. మెల్లగా డైరీ తీసింది. పద్దెనిమిది వేలు ఇవ్వాలి. యాభై రూపాయలు నెలకు ఇస్తే ఎప్పుడు తీరేను.

కన్నీళ్ళు పర్యంతం అయింది.

"అన్నయ్యా! ఇది నీకు ధర్మం కాదు. ఆయన మిమ్మల్ని పీడించి కట్నం తీసుకన్నారా?" అన్నది ఏడుస్తూ.

అతని భార్య కమల వచ్చింది. కంపరంగా చూచింది.

"డబ్బు . . .డబ్బు . . .డబ్బు . . . .! వెంట తీసుకుని పోతారా! మనవాళ్ళు కొంచెం మా పరువు తీస్తున్నావా? ఇదిగో ఏం సొక్కముంది? ఆ యాభై రూపాయలు ఇవ్వం. దిక్కున్నచోట చెప్పుకో." అన్నది కమల.

డబ్బు తీసుకునే రోజు కమల అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

రాజేశ్వరి! చిన్న దానివయినా పెద్ద మనసు నీది. మా పరువు ప్రతిష్ఠలు నీ వల్ల నిలిచాయి. నీ డబ్బు పువ్వుల్లో పెట్టి బ్యాంక్ వడ్డీతో ఇస్తాను అన్నదదివేనా!

డబ్బు చాలా మహిమ గలదని అర్థం అయింది. దాన్ని నిర్లక్ష్యం చేస్తే ఎంత శిక్ష పడుతుందో కూడా తెలుసుకుంది.

"అన్నయ్యా! మీ పరువు తీయాలని కాదు. ఆయన వచ్చే లోపల డబ్బు ఇవ్వాలి ఎలాగయినా సరే . . .ప్లీజ్ . . ." ప్రాధేయపడింది.

"ఒకసారి చెప్పేను. నెల కింత అని ఇస్తాను." ఆయన ఖచ్చితంగా అన్నాడు. అక్కడ ఏం మాట్లాడినా లాభం లేదు. ఏ మాత్రం సభ్యత సంస్కారమున్న మగాడయినా భార్యముందు అప్పచెల్లెండ్లను అవమానించడు. అంతకు దిగజారడంటే ఎంతకయినా దిగజారుతాడు. మెల్లగా ఇంటికి వచ్చింది.

"ఏమమ్మా ఒంట్లో బాగుండలేదా?" అత్తగారు ఆప్యాయంగా అడిగితే ఆమెకు కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నాయి. వాళ్ళ ఎదుట పడకుండా గదిలో దూరింది. సాయంత్రం మళ్ళీ శివశంకరం ఇంటికి వెళ్ళింది.

"అన్నయ్యా! ఆయన ఎంతో నమ్మకంతో నాకీ పని అప్పగించారు. ఎలాగయినా డబ్బు సర్దు అన్నయ్యా!" ప్రాధేయపడింది.

"రాజారావు ఇచ్చాడా?"

"ఇస్తానన్నాడు" అన్నది అక్కడ జరిగిన విషయాలు చెబితే నవ్వులాటగా ఉంటుందని.

"వాడు ఇచ్చిన రోజు నా దగ్గరా తీసుకో."

"అన్నయ్యా" దెబ్బ తిన్నట్టు చూసింది.

"అవునమ్మా. మీ వదిన ముందు నా కెంత అవమానం. ఏమనుకుంటుంది. మీ చెల్లెలికి మీ

వయో పరిమితి లేదు!

చాలా తక్కువ జీతం!

GOLDEN OPPORTUNITY!

కాలేజి హాజరు అవసరములేదు!

చక్కని ఫలితములు!

తరగతులు 21-6-79న ప్రారంభించబడును

1. ఎమ్.బి.ఏ., ఎమ్.బి.ఎమ్., ఏ ఎమ్.ఐ.బి.ఎమ్, బి.యల్. మరియు పి హెచ్.డి.
( ఏ పట్టభద్రుడైనను అర్హుడు )
2. మైసూర్ బి.ఏ., బి.కామ్. మరియు ఎం.ఏ.
( గత పాఠశాల చదువు అవసరము లేదు. )
3. కామ్. యూనివర్శిటీ-ఇంటర్, డి.కామ్., బి.కామ్., బి.కామ్. (ఆనర్సు) మరియు ఎమ్.కామ్.
( ఎస్. ఎస్. ఎల్. సి., కేరళ కంపార్టుమెంటల్ ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ఎస్.ఎస్.సి., హెచ్. ఎస్. సి., పి. యు. సి. ఉత్తీర్ణులైనను కాకపోయినను అర్హులే. )
4. ఆగ్రా బి.ఏ. మరియు బి.కామ్. (రెండు దఫాలుగా)
5. అకౌంటెంట్లు మరియు ఆడిటర్లు, బి.ఇడి. మరియు యమ్.ఇడి. (ఏ పట్టభద్రుడైనను అర్హుడు.)
6. ఇంటర్ ఆర్ట్సు, కామర్సు మరియు పి.యు.సి.
( ఎస్.ఎస్.ఎల్.సి., ఎస్ఎస్.సి., హెచ్.ఎస్.సి.లో ఉత్తీర్ణులు అర్హులు )
7. ఢిల్లీ, మద్రాసు మరియు మధుర మెట్రిక్.
( గత పాఠశాల చదువు అవసరము లేదు. )
8. హోమియోపతి
9. అకౌంటన్సీ
10. ప్రీమెట్రిక్
11. సర్వీసు కమీషన్

* సమర్థవంతమైన కరెస్పాండెన్స్ కోర్సులు * గ్యారంటీ సర్టిఫికేటు ఇవ్వబడును. * ప్రపంచంలో ప్రఖ్యాతి వహించిన సమర్థవంతమైన సంస్థ!
* ఐ. ఏ. ఇ., ఐ, బి. ఏ. ఎం. మరియు కామ్ యూనివర్సిటీచే గుర్తించబడి, అనుబంధించబడినది.

పూర్తి వివరములకు దయచేసి రు. 2/—లు మనియార్డరుతో దరఖాస్తు చేసుకొనండి:

SRI MURUGAN TUTORIAL INSTITUTE
(Estd : 21—3—1952 * Govt. Regd. No. 3072)
H. O. RISHIVANDIYAM - Pin : 606 205 - Tamilnadu

బ్రాంచీలు :— సిలోన్, మలేషియా, సౌత్ ఆఫ్రికా, మారిషస్, ఇండోనేషియా, మద్రాసు, సేలం, బొంబే, ఢిల్లీ, కలకత్తా మరియు అండమాన్.

ఠంటే మర్యాద, గౌరవం లేదు — అనుకోదూ?

"వద్దన్నయ్యా అంతమాటనకు. తీసుకునే టప్పు డలా అన్నావా?"

"అవసరానికి కెన్నో అంటారు. అవన్నీ నిజం అనుకుంటారా" అన్నాడు నిర్లక్ష్యంగా.

రాజేశ్వరికి మతి పోయింది. పిచ్చిదానిలా ఇద్దరన్నల దగ్గరకు వెళ్ళింది. ప్రతి రోజూ వెళ్ళి ప్రాధేయ పడింది.

సెటప్ అనే పరిస్థితికి వచ్చారు.

"నీకు కళ్ళు నెత్తికి వచ్చాయే. ఎవడితో చెప్పు కుంటావో చెప్పుకోపో" అన్నాడు శివశంకరం.

వాళ్ళ అభిప్రాయం అర్థం అయింది. రాజేశ్వరికి. మతి పోతూంది. తల్లి దగ్గర ఏడ్చింది.

"బంధువులతో డబ్బు లావాదేవీలు వద్దని నేను మొదటే చెప్పాను" అన్నది. అసహాయురాలు అంత కంటే ఏమనగలదు. ఇద్దరి కొడుకులు వారి నుండి భర్త ప్రావిడెంటు ఫండు, ఇన్స్యూరెన్స్ డబ్బు దాచి రాజేశ్వరికి వివాహం చెయ్యటమే గగన మయిపోయింది. ఆటు కొడుకులు, ఇటు కూతురు. ఆమె ఏమనగలదు. అయినా అని, ఆశ్రయం పోగొట్టుకుంది.

"ఆడపిల్ల కంట తడి పెడితే అరిష్ట మంటారురా నాయనా! దాని డబ్బులో కొంతయినా ఇచ్చి, తరవాత ఇస్తామను" సలహా ఇచ్చింది.

"బోడి డబ్బు, వెధవ డబ్బు తనకే ఉందని అంత అహంకారమా అన్నలనే నమ్మి అప్పు వసూలు అడుగుతుందా" కోడలు దులిపింది. మాట, మాట పెరిగి కూతురు దగ్గరే ఉండు. — పొమ్మన్నారు. ఆమె అలిగి చెల్లెలు ఇంటికి వెళ్ళింది కుడితిలో పడ్డ ఎలుకలా అల్లాడిపోయింది రాజేశ్వరి.

"ఏమమ్మా అలా ఉంటున్నావేం?" మామ అడిగాడు.

ఏమిటో ఈ పెళ్ళిళ్ళు, పారిస్ ట్రిప్పులు చిరాగ్గా ఉంది అనుకుంది. అత్తగారు. ఈ సమస్య వారితో చర్చించా లనుకుంది. కాని నిలువలేదు. ప్రతిసారీ భయంగా ఉండేది. ఆమె సతమత మవు తుండగానే జూలై ఫస్ట్ దగ్గరికి వచ్చింది. ఆమె త్వరగా తనకున్న నగలన్నీ మూట కట్టి బంగారం కొట్టుకు తీసుకు వెళ్ళింది. తరుగుడు, విరుగుడు పోగా ఎనిమిది వేలు వస్తుందన్నారు. ఆ రోజు ఆమెకు నిద్ర రాలేదు. ఎనిమిది వేలు పెట్టి ఎక్కడో ప్లాటు కొంటుంది. అది కాదు ముఖ్యం. భర్త తనపై ఉంచిన నమ్మకాన్ని నమ్మచేసింది.

"అమ్మాయి! అబ్బాయి వస్తున్నాడంటే సంతోషించాల్సింది, విచారిస్తుంది ఎందుకంటావ్?" మామగారు అత్త నడగటం వినించింది.

"ఏమోనండీ అదీ కాక ఏదో విచారంగా ఉంటుంది. పగలంతా ఎక్కడో తిరిగి వస్తుంది" అనుకున్నా రావిడ.

"ఏమిటో ఇంకో ఇరవై రోజు లయితే మన బాధ్యత తీరుతుంది" ఆయన నిట్టూర్చారు. వెళ్ళి ఆయన హృదయంలో తల దాచుకుని బావురుమని ఏడ్వాలనిపించింది. ఏడ్వలేక పోయింది. ఆశగా తనను చూచి అయినా అన్న హృదయం కరుగుతుందేమో అని వెడితే తలుపు వేసుకుంది వదిన.

వదినకు కావల్సింది డబ్బు ... డబ్బు

డబ్బు పాపిష్ఠిది అంటారు. కాదు. గారడీలు చేస్తుంది. పిచ్చిదానిలా అయింది రాజేశ్వరి. ఆమె ప్రయత్నాలతో ఉండగానే అనుకున్న తారీఖు రానే వచ్చింది.

"ఎరైవింగ్ టుమారో మార్నింగ్ ప్లేన బాంబే నుండి" అన్న బలరామ్ టెలిగ్రామ్ చూసు కుని తల్లడిల్లిపోయింది రాజేశ్వరి.

"టాక్సీకి రాత్రే చెప్పిరండి" అన్నది హడావుడిగా అత్తగారు.

రాజేశ్వరమ్మా బజారుకు వెళ్ళి రెండు దుప్పట్లు ఒక హార్లిక్స్ సీసా పట్టుకు రా తల్లీ" అన్నాడు మామగారు.

రాజేశ్వరి బజారుకు వెళ్ళి కావల్సిన వస్తువులు తెచ్చింది. గదంతా అలంకరించింది. తను హుషారుగా తిరిగింది. అత్తమామలు నిట్టూర్చారు. వాళ్ళుకూడా రాత్రంతా కలత నిదుర పోయారు. తెల్లవారు జామున మాగన్ను పడింది.

మళ్ళీ మెలుకువ వచ్చేసరికి పొద్దెక్కింది.

"అయ్యో ఇదేం నిదురండి, దరిద్రపు నిదుర. టాక్సీవాడన్నా లేపలేదేం?" అనుకున్నారా దంపతులు. ఏర్‌పోర్ట్‌కు వెడితే ప్లేన్ వచ్చి కొడుకు బయలు దేరితే సమస్యే — అనుకుంటూండగానే బలరామ్ టాక్సీ దిగాడు. తల్లి దండ్రులకు పాదాభి వందనం చేసి టాక్సీవాడికి డబ్బులిచ్చి పంపేశాడు.

తండ్రి అతను తెచ్చిన సామాన్లు తెచ్చి లోపల పెట్టాడు. తల్లి ముసిముసిగా నవ్వుతూ గది వంక చూపింది.


బలరామ్ గదిలో అడుగు పెట్టి ఆశ్చర్యపోయాడు. అలంకరణ విపరీతంగా కనిపించింది. మంచాల మధ్యలో నిశ్చింతగా నిదురబోతుంది రాజేశ్వరి.

"రాజీ ... ఏయ్" అతను నవ్వుతూ ఆమె ప్రక్కన చేరాడు.

"నేను వస్తున్నానంటే నీకు నిదురెలా వచ్చింది. ఎన్ని రోజులయింది నేను నిద్రకు దూరం అయి" ఆమెకు కితకితలు పెట్టాడు.

ఇటు తిప్పాడు. అంతే షాక్ కొట్టినట్టు లేచాడు.

"అమ్మా ..." అన్న గావుకేకకు తల్లి తండ్రి పరుగెత్తుకు వచ్చారు. అప్పటికే కర్రలా బిగుసుకు



పోయింది రాజేశ్వరి.

"రాజీ ... " బలరామ్ అరిచి ఆమెను పొదివి పట్టుకున్నాడు. "రాజీ ఏమయింది రాజీ ఏమ యింది? నాపై కోపం వచ్చిందా! ప్లీజ్ రాజీ" అతను ఆమెను కుదుపుతుండగానే బలరామ్ తండ్రి వెళ్ళి డాక్టర్ని తెచ్చాడు. అతను పరీక్షచేసి ప్రాణం పోయిందనీ కనీసం నాలుగు గంటలయినా అయిందని చెప్పాడు. అందరూ ఘొల్లుమన్నారు.

రాజేశ్వరి తలగడ క్రింద నిద్రమాత్రల సీసా ఒక చీటీ ఉంది. నా మరణం నేను కోరిందే. జీవి తంలో ఓడిపోయిన నేను నిదుర మాత్రలు మింగాను. నాకు నా భర్త బలరామ్ తప్ప ఎవరూ దహన సంస్కారాలు చెయ్యవద్దు. అతను ఉదయం రాకపోతే వచ్చేవరకు అయిసులో ఉంచండి" ఆమె సంతకం ఉంది.

బలరామ్‌కు భార్య మరణం ఒక పజిల్గా మిగిలింది. పోలీసులు, బంధువులు, తల్లి, అన్నలు అంతా వచ్చారు.

ఏమిటో నమ్మ అత్తమామ దగ్గ రుంచారో ఏదయిన అవమాన కరంగా మాట్లాడి ఉంటారో నిందమోపి ఉంటారు.

జనం ఇదే అభిప్రాయంతో ఉన్నారు. బలరామ్‌కు మతిపోయింది. తన తల్లి తండ్రిని తా నెరుగును. అతను చేసేది ఏం లేక రాజేశ్వరికి అంత్యక్రియలు చేశాడు. ఆమె శవం బయలుదేరుతుండగా, సూట్‌కేసు తీసి చీరలు, సెంటుసీసాలు అన్నీ పాడెలో వేశాడు.

"రాజీ రాజీ! ఎందుకిలా చేశావ్ ..." అని అతని హృదయం ఆక్రోశించింది.

అందరూ స్నానాలు చేస్తున్నారు. రాజేశ్వరి తల్లి ఒక చోట కూర్చుని ఏడుస్తూంది. కొడుకులు నిలబడ్డారు. తనకు భార్య దొరుకుతుంది కాని, ఆ తల్లికి కూతురు దొరుకుతుందా! ఆర్తిగా ఆమె దగ్గరకు పోయాడు.

"ఎంత అన్యాయం జరిగిపోయిందిరా. దాని ప్రాణం మీరే తీశారా! తెలుసుకుంటూనే ఉన్నాను. వద్దు అమ్మా! ఈ డబ్బే ప్రాణం ఇచ్చే స్నేహితుడిచేత ప్రాణం తీయిస్తుందే అని. వినలేదు. అన్నలని నమ్మి నమ్మింది. పాపిష్ఠిదాన్ని! పూర్వం ఉన్నా ఇంత అనర్థం జరగనిచ్చేదాన్ని కాదు." ఆమె కొడుకు లను పెట్టే శాపనార్థాల వల్ల బలరామ్‌కు సర్వం అర్థం అయిపోయింది.

అతనింటికి రాగానే రాజేశ్వరి బీరువా తీశాడు. పాస్ బుక్కు లున్నాయి, అందులో తను పంపిన డబ్బు వివరాలున్నాయి. మర్నాడే విత్‌డ్రా చేసింది. ఆఖరు రెండు నెలలు పంపిందలాగే ఉంది. క్రితం రోజు కట్టిన ఎనిమిది వేలుంది. "నా ప్లాటుకు సరిపోదు క్షమించండి. డబ్బు ... డబ్బు బంధువుల కివ్వకండి, ఇచ్చినా దానం ఇవ్వండి, నా కోర్కె తీర్చ లేని అశక్తురాలను మన్నించండి ..."

రాజీ! ... అతను ఆవేశంగా లేచాడు. తన బావమరుదులు హంతకులు. కానీ సాక్ష్యంలేదు.

డబ్బు ... ఎంతపని చేసింది. 'రాజీ! నన్ను అర్థం చేసుకోలేదు. అని అతని హృదయం ఆక్రోశిస్తూ ఉంటే అసహాయుడై కూర్చున్నాడు. *